ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 6-4-1975

నవ్యకవుల కవితలలో

సామాన్యుని చిత్రణ

డా॥ ఎలి మురళీధర గౌడు

"[illegible]లు నదీ నాగరికతలో
సామాన్యుని జీవనమెట్టిది
జమహల్ నిర్మాణానికి
[illegible]న్న కూలీలెవ్వరు?
[illegible] హాజ్యపు దండయాత్రలో
[illegible]మాన్యులు సాహసమెట్టిది
[illegible]లక్కిన పల్లకి కాదోయ్
[illegible] మోసిన బోయీలవ్వరు."

అని ఆశ్చర్యంగా ప్రశ్నించిన మహాకవి శ్రీ శ్రీ తన రచనలలో సామాన్యుని జీవితాన్ని సమగ్రంగా ప్రతిబింబింపజేశారు. తన సాహిత్యాన్ని జనుల ప్రయోజనం కోసమే ఉపయోగించి సారస్వతంలో సామాన్య మానవునికి ఒక విశిష్ట స్థానాన్ని కల్పించారు. సామాన్యుని దృష్టిలో పెట్టుకొని కవిత్వాన్ని వ్రాసిన కవులో శ్రీ శ్రీ ప్రథముడని చెప్పవచ్చు.

"[illegible]కైక జీవన సౌందర్యానికి
సమానమైనది లేనే లేదని"

గుర్తించిన శ్రీ శ్రీ

"క్షుద్రజీవులకు క్షుద్రజీవులకు
నిత్యమంగళం నిరాటంకమూ
సృష్టి వాక్యములు సంధానిస్తూ
స్పర్శ వాద్యములు సంధానిస్తూ
వ్యర్థ జీవితయదార్థ దృశ్యం
[illegible]వాడిగా ఇక అరంచబోయే
[illegible]ని వేదముల జీవనాదములు
[illegible]క్తుకంఠాలు చదువుతాయోయ్."

అని [illegible] చెప్పాడు. రూపులేని, గూడులేని పశువులవంటి బిక్షువులను, సంఘపరిత్యక్తులను, జనులవలన తిరస్కృతులను, సంఘానికి బహిష్కృతులను [illegible]పులు, వ్యాధాశయులు, హృదయములు హతాశులను పీడితులను తాడితులను ఓదార్చాడు.

"నరపరాధులై దురదృష్టంచే
[illegible]సాలల్లో చిక్కే వాళ్లు
[illegible]హ రాక్షసుల పదఘట్టనచే
[illegible]న హృదయంతో కనలేవాళ్లు
[illegible]ష్టించితన కడుపుమంటచే
[illegible]గించి నమ్మలు కట్టేవాళ్లు
[illegible]పు నిష్ఠురమై, జని నిష్ఠురమై
[illegible]హతినిగోలిని వెదకేవాళ్లు." వీళ్లవ[illegible]ం పూరిస్తారని ధనస్వామ్య వర్గాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

"నా రచనలలో లోకం ప్రతిఫలించి
నా తపస్సుఫలించి నాగీతం గుండెలలో
మార్మోగుచూచిన నా జాతిజనులు పాడుకొనే
గీతంగా,
మార్గదర్శనాలని ఆకాంక్షించిన శ్రీ శ్రీ
మరో ప్రగతిపథం పిలుపును సామాన్యులకు
అందజేశాడు - ప్రజాస్వామికాన్ని దైవత్వాన్ని
కల్పించారు. ఉత్తేజాలన్నిచేశారు. సామాజిక
స్పృహను తన కవితల ద్వారా మొదటి
సారిగా విశ్వరూపంగా చూపించారు.

భావ కవితాయుగ, అంతరించిన పిదప
తర్వాత కవులు మానవుల్ని ప్రధాన వస్తువుగా
చేసుకొని కవిత్వాన్ని ప్రచురించడం మొదలు
పెట్టారు. అభ్యుదయకవులు, ప్రగతి వాదకవులు సమాజాన్ని, అతిసామాన్యులు
సామాన్యుణ్ణి దృష్టిలో పెట్టుకొని అతని
జీవితగతులను కవిత్వంలో ప్రతిబింబించడం
నేర్చుకున్నారు. నా మాన్యునికి సాహితీ
ప్రపంచంలో ఎన్నడూ లేనంత గుర్తింపు
ఈ శతాబ్దంలో కలిగిందని చెప్పవచ్చు.
పరిస్థితుల కష్టాలకు దేవుళ్ళు పూర్వజన్మలో
చేసిన పాపాలు కారణాలుగా పేర్కొనే
రచయితలను ఏమి చేసినా పాపంలేదని
శ్రీ కొగవటిగోపాల కృష్ణయ్యగారు అన్నట్లు
సామాన్యుడు బాగు పడుటకు పోవడానికి
ఇటకా అణగదొక్క జడడానికి ఈ
ప్రవృత్తే కారణం. అంతేకాని దేవుళ్ళు,
పూర్వజన్మలో చేసిన పాపాలను కారణాలుగా
పేర్కొనడం పొరపాటే.

"పతి నిమిషం సంఘర్షణలో
నొక్కుతున్న కాళ్లను ఇత్తుడు
దంతం పెట్టి దంతలు వేసే
బానిస దారిద్ర్యం లోంచి—
పతి చెమట చుక్కను, కన్నీటి
బిందువును
పై వాడి స్నానపానాచుల కొందించి
తాను మాత్రం మురికిలోనే మగ్గిపోయే
దుర్భర వేదనలోంచి (సుధామ)"—

బయటపడాలి. అందుకు "అల్పుడగు
అన్నదమ్ములను పేల్కొల్పుమనడానికి
రక్త అంచులమీద రాసుకు నకపడానికి"
పతి పక్షి సిద్ధంకావలిసిన అవసరం
ఎంతైనా వుంది.

"కందివాడి మీద,
ఒడిగి తల పంచేవాడి మీద
పోట్లో నాలుక లేనివాడి మీద
చక్కులు చూసేవాడి మీద
చక్కమోహం వేసేవాడి మీద
అధికారం చెలాయించడం
ఈనాడు అంతటా సర్వసాధారణం
ఈ ధోరణి పూర్తిగా మారి
సంస్కారం అబ్బేవరకూ
సర్వస్వం సన్నబాట్ల ఆధిమాన్యం
పూర్తిగా తంపుకొని
తట్టను తీసేసి తీసుకు అప్పుడు."

ఇదే శ్రీ శ్రీ రాశారు అని పాయిం. ఆ
ధోరణి పూర్తిగా ఎట్లా మారుతుందో ఎలా
సాధ్యమవుతుందో అన్నవి అరుదు చిక్కుడు
సమస్యలు. ఎంతకాలం నిరీక్షించాలో
అనుమ్య గోచరమే.

ఈ లోకంలోని దీనులను, పేదలను
గురించి దైన్యంగా మనస్సు కరిగేలా
తలక్ అంటాడు—

"దిన్నమ్మా,
పళ్ళంబడుం భయపడిపోయినమనుష్యులు
రేపటిని గురించిన భయం సంపూర్ణం
అజ్ఞాతంగా తమలోదాగిన లమసుచూసి
గతంలో కూరుకుపోయిన మనుష్యుల
గతించిన కాలపు నీడలు
దిన్నమ్మా
పీళ్ళంబడు తూలిలు తగిన ఎలుకలు
పలుగుల్లోంచి బయటికి రాలేవు
లోపల్లోపలే తిరుగుతాయి
మొళ్ళంపట్ల ఒలారుల
పీళ్ళంబడు పద్ధతరగత పర్వతాలు
త్రిపుటికుల స్వేచ్ఛ పర్వతనకి పతి
నాన్యకారులు
ఫలాలయిపు పూజాపుటలు."

సంఘంలో తన్ను కదిలించిన సన్నివేశాలను గురించి మాట్లాడుతూ తలక్—

"నేను చూశాను నిజంగా
మూర్తీభవించిన దైన్యాన్ని ప్రాణాన్ని
క్షుధితాత్మ కల్లోల నీరవదుల్ని గద్యకే
భూకార వికారుల్ని
ఇది ప నాగరికతకు పలకలు
ఏ విజ్ఞాన ప్రకర్షకు పర్యవసాన
ఏ బుద్ధదేవుడి జన్మభూమికి
గర్వ స్మృతిగా"

అని అంటాడు. సంఘంలోని సామాన్యుని దుస్థితిని చూసి గుండెకరగి కదనా భరితగీతాలను ఆలాపిస్తాడు. మానవతావాదాన్ని ఉచ్చస్వరములో వినిపిస్తాడు.

"మనిషి (ముఖ్యంగా సామాన్య మానవుడు) ఎక్కడపలిసిన దైన్యం ఒక జీవిత కాలం లేదు అని అంటాడు అరుద్ర. ఆయనే అన్నట్లు నాయకులకు బాధితుల పీడితుల పోట్ల మా తపః కావాలి-ప్రజల కష్టసుఖాలు అవసరం లేదు."

సర్వమానవ సమాజాన్ని అంచులలోని సామాన్యుని స్థితిని కళ్లకు కట్టినట్లు చిత్రించిన ప్రజాకవి కాళోజీ. ఆయన అంటాడు—

"కుటిల మతులు చెప్ప మొగాలు
జగతిలో రంగే రెండు రకాలు
చతురపట్టి విలాసం లోలకు
దేజిల సర్వనం ముడిసటకు
లోకమెపుడు చతురనిదే సాక్ష్య
లేదమాయకుల కందు పాత్ర"

మళ్ళీకా కాళోజీ—

కార్మికులు, రైతులు కష్టజీవులకు
తాళి పట్టిన భర్తలని సామాన్యులను
లూటీ చేయడానికి రాజకీయ పక్షాలు
అని అంటాడు.

"మేధావుల కార్యాచరణం,
సామాన్యుల పాలిటి మరణం
ప్రజాస్వామ్యం గొప్ప రాజ్యం
నటరనాయకస్మృతుల రోజ్యం" అని

అంటూ ఆయన అన్నాడు.

"మన్నునదున్న బ్రతికి కుమారులు
అగని మిల్లు ఫ్యాక్టరీ మన్నుగలోని కవు
మన్ నడిపించేవారు ఇద్దరుకలే అన్నయ
లంచరుస్ ప్రజలదుంచు ఎరుంగరుదు వారి
బాధ లేమున్నవో, వారి భావి ఎదున్నదో
కూడ ఎరుంగనుదు" సభా " అని అంటాడు

శ్రీ జి. బాలకృష్ణ—

"కడుపు కూటి కటకుల్ని
కన్నవిద్ద నమ్ముకొనే
ఎడారి గుండెల వరదల
ఒడారాల గుడారాల
ముల్లలో సగ్నగీర్ల" సుక్తి కాలు
విన్నవించిన శ్రీ రాజశ్రీ వేంకట రామా

(మిగతా రేపు పేజీలో)

ముందుచూపు లేకుంటే...

"ముకుందం దగ్గర్నుంచి." అన్నారు కంపెనీలో పక్కన్నూ అన్నవి అమ్మ. ఆ మాట వినేసరికి ఎగిరిగంతేసినంత పని చేశాను. అన్నం తినాలని కంటే ముందు కూర్చున్నప్పుడు. గుర్తులను మిగిలే సేఅంత అకలేసింది. ముకుందం ఏమ్మాడని తలిసిన తరువాత ఆ అకలంతా మరుగ్గ పట్టి పోయి ఎగిరిపోయింది.

ఆ సంతోషంలో రెండు ముద్దలు తిన్నాడు. వాడు మాడమాడు ఎప్పుడు వాడుతూనే అదే నా మనసు ఆమ్మడ్డాపడ.

ముకుందం దాదాపు అన్నవారి ఆస్తిగా వారసుడు. వాడు చిన్నతనంలో తల్లి తండ్రులను పోగొట్టుకొన్నాడు. తల్లి-తండ్రులకు బుద్ధి లేక అవకతవకల్ల ఉన్న ఆస్తికంతా అధిపతి అయ్యాడు. ఇకపోతే ధనం నుండి వాడి మంచి చెడ్డా వాడి మేనమామ చూస్తూ వచ్చాడు. మేనమామ అలా చూడడానికి కష్టసుఖంతోపాటు ఆయనగారి స్వార్థం కూడా లేకపోలేదు. ఆయనది చితికిపోయిన కుటుంబంగా పెద్ద. పిల్లలతో సతమతమైపోయే కుటుంబంలో ఉండాలిలో ఉయాసిసు లా తొబుట్టువు ఆస్తి ఆసరాగా అనిపించింది. అప్పటి నుండే ఆయనగారు తన పెద్ద కూతురును ముకుందానికివ్వాలని కలలుకంటున్నాడు. అయితే మామకు అల్లుడికి ఈ విషయం దగ్గరే కాపెసాల్సాడు.

వాడి మనస్సులో ప్రజాసేవ ఆశయాలు రూపుదిద్దుకొన్నాయి. వాడి ఆశయాలకు అంతరాయం కలిగించడానికి ప్రయత్నించే బాధ్యతనాసరి వాళ్లను మరుడిణం నుంచి పుడుగుడు చూసినట్టు చూస్తాడు. వాడి ఆశయాలలో చిచ్చుకు పెద్ద దూర్దరునవ్వాలని అందాం అంటాడు "పెళ్ళిచేసుకోవాలని ఇలా యింకా ఎన్నో ఉన్నాయి.

ఈ కోరికలు వాడికి చిన్నప్పటినుండి వచ్చినవివాపు. వాడప్పుడైతే కాలేజీలో ప్రవేశించాడో అప్పుడే ఆ కోరికలు వాడిలో ప్రవేశించాయి

ఎప్పుడైనా మిత్రులలో వాడు ఆశయాలు తెలిసిన వాళ్ళు, వాడిని ఎగతాళి పూర్వకంగా ఆలోచించండి మళ్ళించడానికి ప్రయత్నించేవాళ్ళు. కాని వాడు మాత్రం మారేవాడు కాదు. పైగా "ఒరేయ్ నా స్నేహం కావలసి ఉంటే ఆమాటలన కండిరా" అనేవాడు. కడుపాతవాళ్ళందరూ ఊరకో అన్నమనో, పద్దానికో ప్రయత్నిస్తే నువ్వు తప్పకుండా ఎ.ఎస్.ఆర్.సు మించిపోతావనో కోతల కోసి వాడిని ఆకర్షించుకొనేవాళ్ళు.

అలా అనేవాడిలో మూర్ఖపు లక్షణాలు లేవని కాదు. ఆవిధంగా పొరపాటునన్నైనా ఎవరైనా అనుకొంటే వాడికి యూక్లాస్ గురించి బాగా తెలియదన్న మాటే. కాళోజీలో వాడంటే తప్పకుండా వాళ్ళ పర్సంటేజి ఎక్కువన్నా, వాడిని నాలుకాలో చూసిన వాళ్ళు వాడి నడతను గూర్చి ఏ ఒకప్పుడైనా మెచ్చుకోకుండా ఉండలేరని చేసుకుంటాను.

వాడిని గూర్చి పూర్తిగా స్పష్టి చేసిన తరువాత ప్రజాసేవ పాయింట్ ఎత్తివేస్తే వాడు ప్రయత్నిస్తే పూర్వదశలో సినిమా నటుడవుతాడనే. ఈ మాటే వాడలో అన్నప్పుడు వాడు తప్పిగా శ్వాసపీల్చి, ఆనందాన్ని మిక్స్చేసి అందంగా నవ్వేడు. దానికి తారణం నోమిది వాడనున్న ఖచ్చితమైన నమ్మకమే. ఈమాటే నేనెవరిముందైనా అన్నప్పుడు ఆ మాటలు సక్షపాతం లేకుండే వల్లాగనో, ఈయనగారు కూడా సినిమా డాక్టరయ్యేట్టున్నాడనో అగుపాటి పూర్వకంగా పరోక్షంగా అనేవాళ్ళు.

వాళ్ళ మాటల్లో మొదటిది పూర్తిగా అబద్ధమైనా రెండోది మాత్రం నా హృదయంలో మొలకరళలో ఉంటనే చెప్పాలి. దీనికి కారణం మా ముకుందం స్నేహమైనా అనుకోండి. లేకుంటే వాడి నడతల్లో నేను వేసిన పాత్రల ప్రభావమేఅనుకోండి ఏదైనా అది మాత్రం నిజం.

ఈ విషయాన్ని నేనుపొరపాటునకూడా ముకుందానికి చెప్పలేదు. నకికరా అటు

కథానిక

పంటి అనుమానమే కలుగనివ్వలేదు. వాడే రెండు మూడుసార్లు నాలో ఒరేయ్ నీకు పరీక్షలు ఉంది. హాలు వుంది. ప్రయత్నిస్తేనినీమానటుడివవుతావురా! అన్నాడు. ఈ మాటలు విన్నతరువాత నాలోని కోరిక పెల్లుబికిన మాట వాస్తవమే. దాని దాన్ని మాత్రం పైకి వెలువడనీయకుండా లోపలే అదిమిపట్టి ఉంచాను.

ఇది యిలా ఉండగా ఒకరోజు ముకుందం పాతకబేలతో మాట్లాడుతూ వయసు పెరుగుతూ ఇరుకు మగుడు వాడని అనిపియ్యాలని ప్రయత్నించాడు. మంచినీళ్లలా నిజ్జు బచ్చు పెడితే చిరకిలి ఏమవుతుందో అలో చించుకో అని ప్రయత్నిస్తూ చూశాడు.

వాడ మాటలు వాడికి మీద ఆశ ఎప్పుడో వదిలేయమన్నాడు. అందుకే వాడు ఇన్నేళ్లక్రిందట అన్ని అమ్మేశాడన్నా కిమ్మనకుండా ఊరుకున్నాడు.

నాకు మాత్రం వాడు అలా వెళ్లడం సంతోషాన్నే కలిగించింది. వాడిని ఆటంక పరచే వాళ్లతో "వాడు యాక్టరయితే లక్షలు సంపాదిస్తాడని అప్పుడు. ఈ ఆస్తి ఓలక్ష్మి లోది వాడని" అన్నాను. వాడుగా వాడికి ధైర్యాన్ని నూరిపోశాను కూడా. ఎవరికి చేసనుకున్నట్టుగానే వాడు తొణకుండా గంభీరంగా వెళ్లిపోయాడు.

నేనొంటరి వాడనయాను. అప్పుడప్పుడు వాడితోపాటు నేను కూడా వెళ్ళితే బాగుండేది అనుకున్నాను. పెంటనే నా పరిస్థితిని అర్థంచేసుకొని మనస్సును అతిరంగా పిలవనివ్వకుండా సరిపెట్టుకున్నాను.

అయితే నా అంచనా తారుమారయింది. కనీసం ఒక్క చిత్రంలోనైనా నటించిన

(మిగతా రేపు పేజీలో)

పాలకుర్తి

మధుసూదనరావు

తున్నాడు.

ముకుందం కోసం నా తాండ్రపాటుని చూసి ఎవరైనా విధ్వంసంగా అనుకోవచ్చు నాకు మాత్రం అలా అనుకున్న వాడిపై నేనుపూనా కాల్చనే అంత కోపం వస్తుంది

అప్పుడు మరి నాకు వాడికి మధ్య బంధం అంతగాఢంగా పెనవేసుకపోయింది. అందుకే వాడంటే నాకిష్టం. నేనంటే వాడి పిచ్చి. దీనితోపాటు నేను అంతగా సంతోషపడడానికి కారణం మరొకటుంది. దాన్ని చెప్పేముందు మా ముకుందం గురించి విపులంగా చెప్పడం అవసరం.

పరమివ్వని వేల్పులు

ఎ. రమేశ్

పేదవాడి నిరాశామయ జీవితంలో కమిలిపోయి పోయాడు పశ్చిమాన సూర్యుడు. అర్థాగిలోతు కళ్ళలోని ఎర్ర జీరలను సంతరించుకొంది ఆకాశం. ఆకాశ నీలి రంగు మారి అందినీయకుండా రాసిన కోరల్లాంటి మేడలు చీకటిని విస్తరింపజేశాయి.

అప్పుడే అక్కడివ్యక్తి చుకాణాల్లో దీపాలు వెలగడం మొదలు పెట్టాయి. రిక్షా ఆపి జేబులోనున్న గుడ్డుతీసి చూశాడు

సత్యం. కిరాయిబోగా తూపాయున్నర మిగులుతుంది. పొద్దుట నుండి రెక్కలు ముక్కలు చేసుకొంటే చిరిగిన ఆదాయం ఇది. ఒకసారి ఆకాశంవంక, ముసుగుతున్న మబ్బుల వంక చూశాడు. ఇంటి వద్ద తిండిలేకయున్న బాబు గుర్తుకొచ్చి రిక్షా ఆసామికి వప్పజెప్పి బయలుదేరాడు. రెండడుగులు వేసేసరికి ఎవరో మెరజట్టుగా ఆగిపోయాడు. వెనుక 'రాంక్' పట్టుకొని వడ్డీల ఎంకయ్య! డబ్బు ఏదిరా? సింహగర్జనలా ఉంది ఆ అరుపు.

"ఇవ్వాళ ఒకనాటికి నన్నొదిలెయ్యండి బాబయ్యా," నీ కాళ్ళట్టుకుంటను. నిన్నటి నుండి పొరనికి తిండిలేదు. నీకు పుణ్యముంటది. చచ్చి నీకడుపునపుడతాను. దీనంగా వేడుకొన్నాడు.

"లేదు! ఈ వేషాలు మా వద్ద పనికి రావు" అని ఆ ఆసామి జేబులో నుండి బలవంతంగా డబ్బు తీసికొని సత్యాన్ని త్రోసివేసి వెళ్ళిపోయాడు. చిన్నపిల్లవానిలా అతి దీనంగా విలపిస్తూ కూలబడ్డాడు సత్యం. అప్పుడే ఆకాశం కూడ ఏడవడం మొదలుపెట్టి సత్యం కన్నీటిని కానరానీకుండా చేసింది.

సత్యం ఒకప్పుడు ఉన్నవాడు. విధి విధించిన శాపమో, చేసుకున్న పాపమో, కాలకర్మమో అతన్ని బికారినిచేసి వీధిలో నిలబెట్టాయి. ఆస్తిపోయినా ఆత్మ ఉన్నవాడు కాబట్టి, యిళ్ళుపోయినా ఒళ్ళు ఉంది కాబట్టి, యాచకుడుగాకాక పోషకుడుగా పట్నానికి వచ్చి రిక్షా తొక్కడం పారంభించాడు. లోకంలోనిమాయరోగాలెప్పుడూ వీదితోడే కాపురం చేస్తుంటాయి. సత్యం కొడుకు బాబు పదేళ్ళవాడు. వాడు కడుపు నొప్పితో నెల రోజుల్నుండి బాధపడుతున్నాడు. పెద్ద పట్టణాలలో ధర్మాసుపత్రులుంటవి. కాని అవి మర్మంతో పనిచేస్తుంటవి. బాగు కావడము, కాకపోవడము రోగులకర్మం మీద ఆధారపడుతుంది. డాక్టర్ వర్మ కూడా ఇదే చెప్పాడు. పిల్లవానికి బలమైన ఆహారం అవ్వమన్నాడు. కాని, తనెక్కడ నుండి తేగలడు? పూటకు గంజి కూడా గతిలేనివాడు పండ్లు పాలు ఎక్కడ నుండి తెచ్చివ్వగలడు? అవసరమొచ్చింది కాబట్టి అప్పుజేశాడు. అందుకు వడ్డీ కట్టాలి కాబట్టి పడుతున్నాడు. తన అప్పు పది రూపాయలు. వడ్డీ రోజుకో రూపాయి. అదికూడ ఎవరిస్తారు? తనలాంటి వాడికి ఎవ్వరూ కన్పరు. ఆ ఎంకయ్య దయామయుడు కాబట్టి తనకిచ్చాడు. ఆ అప్పు ఇచ్చిన నాడు తమరు బాలా ఏ యా మ యు లు బాబయ్యా! తమలాటి వాళ్ళని ఆ ఏడకొండల వాడు వేయేళ్ళు చల్లగా చూడాలని దండం పెట్టుకున్నాడు.

ఆ అప్పుకు వడ్డీ పెరగేంద వాసి, పిల్ల వాడికి జబ్బు తగ్గేందకాదు. పది రోజు వడ్డీ కడుతున్నాడు. అప్పు మాత్రం తీరడం లేదు. నాలుగు రోజుల్నుండి కూలి డబ్బులు కిరాయికే చాలడంలేదు. అదగపలిసిన వాళ్ళు దగ్గర చేయబలిసినన్నా లేదుపుట్ట చేశారు. మూడ్రోజుల్నుండి సరిగా తిండి లేదు; రెండ్రోజుల్నుండి అసలేలేదు

పుట్టినవాడు చావక తప్పదన్నట్టు వంద సత్యమో బతికి ఉన్న వాడికి బాధలు అంతే. బాధ తెలియనివాడు జీవితానికి అర్థం తెలిసికోలేడని కొంటాను. పది మనిషి ఎప్పుడూ ఏదో ఒక బాధతో ఉంటాడు అన్నం లేదనే బాధ, ఆడది లేదనే బాధ, రెక్కలు వాన కురవలేదనే బాధ, రాముని కి సీత లేదనే బాధ, దొంగలు పోలీసుల బాధ, ఎలుకలకు పిల్లల బాధ, శంకరాచార్యులకు

(మిగతా 4వ పేజీలో)



సామాన్యుని చిత్రణ

(శేష పేజీ తరువాయి)

రాష్ట్రపతి. సామాన్యుని దుస్థితికి ప్రధాన కారణాలైన ప్రభుత్వ విధానాలను, జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ శ్రీ ఎ. నారాయణ—

"ఈపిరి సలుపని ప్రజా స్వామ్యంలో
ఏ పేటా కట్టుల కాటకాల ప్రాపిడ్లు
తోటికిలేని కూలి వాని కమ్ముతున్న
లాటరీ టిక్కెట్లు
సామాన్యునికోసం దిగుమతి అవుతున్న
పర్సేలేని దారిద్ర్య పు కేటాయింపుల
ఫర్చుల ఖాతాలు
నల్లదేశి నల్లగ్లద్ద దళారి వేలగాళ్లు."అని అంటాడు.

ఇక సామాన్యుని స్థితి మెరుగవుతున్న అని కనుచూపు మేరలోనైనా లేదు. శాసన సభలలో, సభలలో సామాన్యుని గురించి చర్చలేకాని ఆచరణలో పెట్టి, అతని జీవనోన్నతికి కృషి చేస్తున్న మంత్రులు అయితే మరి అతని స్థితి ఎక్కడ కనిపిస్తుంది? గొంగళి అక్కడే వేసినట్టుండడం ప్రత్యక్షకరం కాదా?

"తన తిని లెగ్గ బలిసి మదం పుట్టిన
ఆ బోటులు కమ్ములాటలో
మాయామర్మం ఎరుగని
అభం శుభం తెలియని
లేక దూడలు కాళ్ళు విరుచుకుంటాయి"
అని శ్రీ ఎ. సూర్యప్రకాశ్ అంటాడు. మొదటి నుంచి "నడుస్తున్న చరిత్ర"యే ఇది. ఇది మారాలి మారడం కోసం ప్రతి మనిషీ సజాయితీతో కృషి చేయాలి. ఈ నాడు ప్రతి విషయంలోనూ ప్రతి రంగంలోనూ సామాన్య మానవుడు పావుగా వాడబడడం అన్యాయం.

"ఈ సమాజాన దోపిడికే నివాస
మందు నీకేమి లేదు-సహింపరాని
వేదనయేకాని వేరు కన్పించబోదు
రిందు-"

అని దాశరథి అంటూ "వ్రాసి వ్రాసి పొత్తముల మూసి, నారలమ్ములో సిరా యింక, రక్తమ్ముపోసి, అరుణ తరుణాధరాల పద్మాలువేసి, ఆకలికి మాడిపోయెద నీకొరకయి" అని పేదవాని పట్ల జాలిపడతాడు - ఆశ్రుపులు నిండిన కళ్ళతో సామాన్యుని స్థితిని చర్చిస్తాడు. తన కవిత్వాన్ని పీడిత వాణి"కి "మైక్"గా ఉపయోగించాడు. ఎంతకూ మారని అతని దుస్థితికి చింతిస్తూ ఆగ్రహంతో, అసహనంతో నిప్పులు కురిపిస్తూ దాశరథి-

"నా గీతావళి ఎంతదూరము ప్రయాణం బౌనో. అందాక-
ఈ భూగోళమును అగ్గివెట్టెదను-
గదులు గదులయి అరలయి
పీడితులిడికి బ్రతుకు విలువలు
నశియించి పాడువడిన-నేటి
స్వార్థ ప్రపంచమునంత విప్ల
వాగ్నుల తుహను లేపి భూనభమున
రింతు-"

అని గర్జిస్తాడు. డాక్టరు సి. నారాయణరెడ్డి ఏమంటాడో చూడండి-

"శ్రమజీవి చెమట బిందువులో
అణిముత్యమూ ఉంది
అన్నిగోళమూ ఉంది
పీడితుని నిట్టూర్పులో
హువురాల మూలుగూ వుంది."
బసవరాయి మిణుగురూ వుంది"

శ్రీ వానమామలై వరదాచార్యులు ఇలా అంటారు-

"మతము దేవుడంటే మానవుని సైంటిస్టు
అవసరమునుబట్టిమతము అంతగొనును నాయకుడు
నా మతమొకటె దైవకుంఠపు లేరుకను గురువర్యుడు
బతుకు దెరువె దేవుండని ప్రవచించును సామాన్యుడు"

స్వాతంత్ర్యంవల్ల సామాన్యుడు బాగుపడతాడని అనుకుంటే మరింత దారుణ స్థితికి దిగజార్చ బడినాడని ఒక కవి ఇలా ఆవేశంతో ఆగ్రహంతో అంటాడు-

"ఏమి మేలు జరిగెను
మూతెదలో చిప్పలు రగిలెను
కొద్దిమంది చేతుల్లో
బడిగిపోయె స్వాతంత్ర్యం.
దూదికన్న తేలికైన
పేద ప్రజానీకమునకు
కన్నీళ్లే కరువైతే
పన్నెలలింకెందులకో?"

శ్రీ మిరియాల రామకృష్ణ ఇలా అంటాడు-

"ఈ శరదృతువులోని తెలి మబ్బులు
నాతోపాటు నిండికి దిగిరాలేక
సామాన్యుడి స్నిగ్ధహస్తం పట్టలేక
శ్రామికుడి శిరోజాలు నిమురలేక
అంత-ఎత్తుగా
అంతస్తుల మీది ఆగర్భ శ్రీమంతుల్లాగ
ఆకాశాంతాల కెగిరే హృదయాల్లాగ
గతాకాశ విమానాల కెక్కే మారు
తాల్లాగ
అంత ఎత్తుగా నాట్యం చేస్తున్నాయి."

ఈ కవితా ఖండిక ఎంతో భావగర్భితంగా, అర్థవంతంగా సామాన్యునికి సరిపోతున్నది.

"చయపుట్టగ పెంచిన చేతనములు
రైళ్ళంబరువిడ
పెలలందుదుపేమే మని విమానముల
నెగసి పోయె"నని

శ్రీ అందె వేంకటరాజము కమల్కులు రన్తాడు. సామాన్యుని జీవితానికి అర్థం పరతాడు సామాన్యునిపట్ల జాలితో ఆయన ఇలా అంటాడు-

"నిగనిసెరు నిట్టూర్పులు నోరుగ
హాయువుగల దెలలయి
గతికి నానుభూతి దెల్పగా జూస్తూ
నంతమ్ము."

ఆధునిక కవుల్లో కొంతమంది సామాన్యున్ని ఉపమానంగా వాడుకోవడం జరుగుతున్నది. ఉదాహరణకు- ఒకచోట ఒక కవి అంటాడు-

"మల్లియలే విందుబోట
సల్లనిసర్పాల జుసలు
సామాన్యుని బ్రతుకు లాగ
పతికిలబడు జీవమ్ములు."

పభుత్వం ప్రవేశపెట్టే శాసనాలు, నియమాలూ నిబంధనలు సామాన్యునికే పర్తింపబడ్తున్నాయి కాని ధనికులపై వాటి ప్రభావం ఉండకపోవటమే కెప్పాలి. శ్రీ దేవరాజు మహారాజు మందలిక ధాపలో పంగ్యంగా ఇలా అంటాడు-

"దియ్యాన్ని రేసను కారటుగాలాల
రేసను కారటుకు యింటి నెంబరు
మరసటి యిల్లే లేరపాయె."

శ్రీ నూతలపాటి గంగాధరం అన్నట్టు-

"ఆకలి అపుపులు-బాధల నిట్టూర్పులు
పేడిపండుబాసలు-మోతువారిన ఆశలు
ఆకలిపోయే. జ్ఞాసలు-అజగరే విశ్వాసాలు-
ఇవ సామాన్యుని జీవిత కావ్యంలో
ఏపుట త్రిప్పినా కొట్టి వచ్చేలా
కనిపించే మాటలు"

అయినప్పటికి భానుపంటి యువకవులు-

"-ఆశ జలపాతాల
ఆవేదనా సంగీతాన్ని వింటూ
పిచ్చుకున్న గాయాల విరి దండను
మెళో వేసుకొని
అనని చితలాంటి హృదయాన్ని
ఆనందపు నందన వనమలా బాధిస్తూ
ఎక్కడికో ఎక్కడికో పోయే
అన్యాయం పన్నిన వలలో [illegible]
[illegible]
కటకటాల పెనుకనున్న నా ఆదర్శాలను
విడిపిస్తాను
ప్రపంచం కప్పుకున్న చీకటి దుప్పటి
వెలుగు తన చేతులతో లాగి వేసుకు[illegible]
[illegible]
టస్సిళ్ళతోవాయు తళ్ళుండ జారిపోయిన
వెలుగులన్ని ప్రోగు చేస్తాను
మోడుచెట్ల మధ్యనున్న
హాడుబర్డ్ గుడిలాంటి [illegible]
మారుస్తాను." అన్న లక్ష్యంతో [illegible]
స్పృహతో కవిత్వం వ్రాస్తున్నారు.

ఇలా తమ రచనల్లో సామాన్యున్ని చిత్రిస్తూ అనేక మంది నవ్యకవులు, యువ కవులు కవితలు వ్రాశారు. వ్రాస్తున్నారు. స్థలాభావంవల్ల, సమయానికి కొన్ని గుర్తుకు రాక కొన్ని లభ్యంకాక-అన్ని ఈవ్యాసంలో పేర్కొనడం సాధ్యంకాలేదు. [illegible] సమగ్రంగా మర్చటిస్తాను.

సామాన్యుని స్థితి ఉపన్యాసాలలోనైనా లేకుండా మెరుగవుతుందని ఆశించడం-

అప్పుడు శ్రీశ్రీ అన్నట్టు—

"స్వాతంత్ర్యం సమభావం
సౌభ్రాత్రం సౌహార్దం
పునాదులై ఇట్టలేచి
జనావళికి శుభంపూచి
శాంతి శాంతి శాంతి శాంతి
జగమంతా జయిస్తుంది
ఈ స్వప్నం నిజమౌతుంది."

ముందుచూపు లేకుంటే...

(శేష పేజీ తరువాయి)

తరువాత వస్తాశనుకున్న ముకుందం వెళ్లిన పదేను రోజులకే తిరిగివచ్చాడు.

వాడు రావడంతోటే "ఊరంతా పాకిపోయింది. నటిని పెళ్లిచేసుకొని అమెతో యర్తంగావచ్చాడని, ఆ విషయం నాచెవిని పడగానే నా ఆనందానికి అంతులేదు. ముకుందం! లక్ష్మి అంటే నీదేరా! మద్రాసు వెళ్లిన పదేను రోజులలోనే సినిమా తారను ప్రేమించి పెళ్లిచేసుకొన్నావు. నీకు జోహారులు! అనుకున్నాను మనస్సులో.

వెనువెంటనే నాలో ఆలోచనా పరంపరలు బార్డర్ లేకుండా పుట్టసాగాయి. ఆమె ఎన్ని చిత్రాలలో నటించి ఉంటుంది. కనీసం ఒక్క చిత్రములోనైనా ఉత్తమ నటి మెడల్ కొట్టేసి ఉంటుందా? ఆమె చిత్రం నేను చూసి ఉంటానా? అనుకుంటూ ఆమె ముందు ఎలా ప్రవర్తించాలో రెండు మూడుసార్లు మనస్సులో రిహార్సల్ చేసుకొని నీట్‌గా ముస్తాబై బయలు దేరాను.

నేను వెళ్ళేసరికి వాడు వాడివైఫ్ పరంధాలో కూర్చొని ఉన్నాడు. చెదురుమదురుగా జనం చూడడానికి వచ్చి వెళ్ళుతూనే ఉన్నారు.

వాడి అదృష్టాన్ని పొగడడానికి మాటలను వెతుక్కుంటున్న నేను తీరా దగ్గరగా వెళ్ళి ఆమెనుచూసి స్తన్నయ్యాను. భూమి కంపించినట్టనిపించలేదు గాని ఆమె ప్రక్కన మా ముకుందాన్ని చూడగానేజాలే సింది. వాన్ని 'దౌర్భాగ్యుడా' ఎంత పని చేశావురా. సినిమా నటిని పెళ్ళి చేసుకుంటానని లలితను పెళ్ళి చేసుకుంటా వట్రా! అనుకున్నాను.

లలిత ఎవరో కాదు. ఆ మధ్య మేము రాజమండ్రిలో వేసిన 'నిజం' నాటకంలో సుశీల పాత్రధారిణి. ఆపాత్ర కోసం మా వాడు హైదరాబాద్ విజయవాడ, తెనాలి గాలించి చివరికి లలితను సెలక్ట్ చేసుకొన్నాడు.

లలిత నాకిదివరకు పరిచయమే కాబట్టి రెండుమూడు తేలిక విషయాలు ముభాముఖిగానే మాట్లాడుకొని "వెళ్ళొస్తారాముకుందం" అని లేచాను. వాడి దగ్గరికి ఎప్పుడువెళ్ళినా గంటల తరబడి మాట్లాడిగాని వచ్చేవాణ్ణి కాదు. ఈసారి ఎక్కువ సేపు ఉండబుద్ధి కాలేదు. నేను లేవగానే వాడూలేచి "అందాకా నేనుకూడా ఏస్తా పారా" అన్నాడు.

కొంచెందూరం నిశ్శబ్దంగా నడచిన తరువాత "రెండు మూడు రోజులలో వెళ్ళిపోతున్నాం రా" అన్నాడు.

నేను ఏమీ మాట్లాడలేదు.

మళ్ళీ వాడే "భూమినంతా బేరం పెడుతున్నానా" అన్నాడు.

"ఎందు కేమిటి?" అన్నాను.

"ఒక ప్రొడ్యూసర్‌ను కలుసుకున్నాను చూద్దాం. అన్నాడు. వెళ్ళి ట్రైచేస్తే లలితను నాకు ఛాన్స్ కొరకక పోదు." అన్నాడు.

ఇప్పుడు వాడి ప్లానంతా అర్థమయింది. లలితను పెళ్ళి చేసుకొని, ఒక్కుమ్మడిగా ఇద్దరూ సినిమా తారలు కావాలని అనుకొంటున్నాడు.

ఈసారి వాడికి పడ్డనుకున్నా కొన్ని నీతులు బోధించాలనిపించింది. స్ట్రాంగ్‌గా అనేస్తే వాడి ధైర్యం దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే లైట్‌గా కొన్ని చెప్పి ఇల్లు చేరుకున్నాను.

నాతో అన్నట్టుగానే ఇల్లుమినహా మిగిలిన ఆస్తినంతా అమ్ముకొని లలితతోసహా మద్రాసు వెళ్ళి పోయాడు ముకుందం.

వాడికి మొదట ఉన్న ఆస్తి, ఇప్పుడు వాడి ఆస్తి, పరిస్థితిచూ డగానే గుండెలో కలుక్కుమన్నమాట వాస్తవమే. కాని, ఈనాడు తారలుగా ఉన్నవారిలో లాలా మంది మొదట ఇదే విధంగా బాధలు పడ తరువాత వెలుగులోకి వచ్చారని ఎన్నో పత్రికల్లో రదివాను కాబట్టి ముకుందానికి కూడా ఫలితం లభించకపోదని సరిపెట్టుకొని తృప్తి పడ్డాను.

ఆ తరువాత. వాడు వెళ్లిన కొన్ని నెలలకు వాడి దగ్గరినుండి వచ్చిన ఒక ఉత్తరం నన్ను ఆనందంలో ముంచెత్తి వేసింది.

వాడికి లలితకు రెండు చిత్రాలలో ఛాన్స్ దొరికిందని, ఈ మధ్య ఒక ప్రసిద్ధ నిర్మాత అందరూ కొత్తవాళ్ళతో చిత్రం తీయడానికి పూనుకున్నారని, అందులో తనకు హీరోపాత్ర దొరకడానికి హండ్రెడ్ పర్సంట్ అవకాశ ముందని, అలాగే నీకు కూడా ఒక పాత్రకోసం ట్రై చేశానని, అయితే అందుకోసం కనీసం నాలుగు వేలన్నా ఆ చిత్రం తీసే నిర్మాతకు ఇచ్చుకోవాల్సి ఉంటుందని, డబ్బు నీ పొలాలు వీలైనంత త్వరలో పంపమని' ఆ ఉత్తరంలో రాశాడు.

నాకు హృదయంలో ఒక ప్రక్క సంతోషం ఉరకలేస్తున్నా మరోక ప్రక్కనాలుగు వేలు ఎక్కడ సంపాదించాలి అనే దిగులు కలిగింది.

బాగా ఆలోచించాను.

నాకు ఇదివరకు పిల్లనిస్తామని వచ్చిన వాళ్ళకు కబురుచేస్తే సరిపోతుంది. వాళ్ళిచ్చే కట్నం ముకుందానికి పంపవచ్చు అనుకున్నాను.

కాని ఇక్కడొక చిక్కొచ్చి పడింది. నాకొచ్చే కట్నంతో మా చెల్లెలు పెళ్ళి చెయ్యాలను కుంటున్నాడు నాన్న.

సందిగ్ధావస్థలో పడిపోయాను.

ఎన్ని విధాలుగా ఆలోచించినా ఒకే ఒక్క పరిష్కారం దొరుకుతుంది.

అందుకే ఎలా జరిగేది అలాగే జరుగుతుంది అనుకొని, నా కొచ్చే కట్నంముకుందానికి పంపడానికే నిశ్చయించుకున్నాను.

అప్పటికప్పుడు అమ్మ నాన్నను ఒప్పించి సంబంధాన్ని కాయం చేసుకొని వాళ్ళిచ్చిన కట్నాన్ని, పొలాలను ముకుందానికి పంపాను.

ఇప్పటికి, ఆ డబ్బు పంపి నెల రోజులు కావస్తున్నది.

* * *

అప్పటి నుండి వాడి సమాధానంకోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న నేను, హఠాత్తుగా వాడే వచ్చాడని అమ్మ చెప్పడంతో అవధులెక్కుండానే సంతోషపడ్డాను.

నాలో ఆలోచనాపరంపరలు ఒకదానితో ఒకటి పోటీ పడుతూ పుట్టసాగాయి. ఆ ఆలోచనలలో ఎక్కువభాగం వాడిని గురించే.

ఇంతకు పూర్వం వాడిని కలుసుకోవడానికి నేను గొప్పగా ఆలోచించడంకానీ, ఆనందించడంకానీ జరుగలేదు.

కాని ఇప్పుడు వాడిని కలుసుకోవడంలో ఏదో ప్రత్యేకత ఉన్నట్టు నాకనిపిస్తుంది.

వాడు ఇప్పుడు పూర్వపు ముకుందం కాదు. యాక్టర్ ముకుందం!

వాడి స్టయిల్ మారిపోయి ఉంటుంది. మరింత ఎత్తుగా, బుర్రగా తయారయ్యాడు. గ్లామర్ వచ్చేసుంటుంది.

ఈ విధంగా ఊహించుకుంటూ బయలు దేరడానికి గుమ్మంవైపు తిరిగాను.

అప్పుడే ఒక వ్యక్తి లోపలికి వస్తున్నాడు. అతడిని ఎక్కడో చూచినట్టు లేగా తోచింది. అంతలోనే నా నరాల్లో రుద్దులమన్నట్టయింది. ఒకసారి ఆ వ్యక్తిని నిశితంగా చూశాను. అంతే.

నా గుండె సహజ వేగాన్ని మరిచి పోయింది.

నా మెదడు పని చెయ్యడం మానివేసింది.

ఆ వచ్చిందెవరో కాదు ముకుందం.

నిగనిగలాడుతూ ఉంటాడనుకున్న ముకుందం కట్టెపుల్లలా ఉన్నాడు.

ఎంతో ఉత్సాహంగా ఉంటాడనుకున్న ముకుందం జీవితంమీద విరక్తి పుట్టిన వాడిలా ఉన్నాడు.

సినిమా హీరోగా చూస్తానను కున్న ముకుందాన్ని టివీ పేషంటులా చూస్తున్నందుకు నా హృదయం మూగగా ఏడ్చింది.

చివరికి షాక్ నుండి తేరుకుంటూ "ముకుందం నువ్వా— నువ్వేనట్రా!" అన్నాను.

ఆ మాట అన్నదే తడవుగా వాడు అమాంతం నన్ను కౌగలించుకొని భోరున ఏడ్చాడు.

వాడి ఏడ్పుకు నా కుజం పూర్తిగా కదిసిపోయింది.

తరువాత వాడు తేరుకొని "అలా ఏటి ఒడ్డుకు వెళ్దాం పదరా!" అన్నాడు.

మౌనంగా వాడిని అనుసరించాను.

తిన్నగా వెళ్లి మేము ఎప్పుడూ కూర్చునే మామిడి చెట్టుకింద కూర్చున్నాం.

వాడివైపు చూశాను. ఎంతో చెప్పాలన్న

(మిగతా 6వ పేజీలో)

కేంద్ర రాష్ట్ర మంత్రులకు మా ఆహ్వానము

కాయకల్పచికిత్సపేర మేము ఒక చికిత్సావిధానము రూపొందించినాము హృదయము ఊపిరితిత్తులు. పైత్యకోశము మొదలగు అంతరావయవములు కన్నాలు పడకుండా వుంటే యీ వైద్యము పొందవచ్చును 3 లేక 4 దశాబ్దములలో యీ చికిత్సవల్ల దేహములో వున్న అన్ని వ్యాధులుతొలగిపోవుటయే గాక సగము వయస్సు కలిసి వచ్చును. అనగా 60 సంవత్సరములవారు ఈచికిత్సపొందిన 30 సంవత్సరముల ప్రాయములో వారికి వున్న యౌవనము కలుగును మీరందరు గానిలేక మీలో కొందరు గాని యీ వైద్యము పొంది ఇందలి సత్యమును దేశమునకు తెలియజెప్పమని కోరుచున్నాము

పద్మశ్రీ విశ్వేశానంద, కార్యదర్శి
శ్రీ యోగాశ్రమము
పెద్దపాలెరు పి.ఓ.
విశాఖపట్టణము 3

ఉద్యోగం

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో "జేసన్స్" డ్రైసెల్ బ్యాటరీలను జీతం-కమీషన్ పద్ధతిపై అమ్మడానికి సేల్స్‌మెన్ కావలెను. ఏనియోగపస్తువుల అమ్మకంలో అనుభవంలో వ్యక్తులకు ప్రాముఖ్యతగలదు. పూర్తి వివరాలను తెల్పుతూ పోస్ట్ బాక్స్ 1550, సికింద్రాబాదుకు దరఖాస్తు చేయండి.

శ్రీ పురుషులకు శుభసూచన: పెండ్లి కన్నముందు లేక పెండ్లి తర్వాత మీకు సంభవించిన నరముల బలహీనత లేక అంటువ్యాధులు గమనించి

శ్రీ డా॥ దేశ్‌ముఖ్
ఎల్ఎంఎస్ సంపదించండి. పూర్తియౌవన సంపద పొందండి. నరములు బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులతో చికిత్స చేయబడును. సమయం ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00 నుండి 8-30 గంటల వరకు.

రూబీ క్లినిక్
దిల్‌షాద్‌టాకీస్ పక్కన మొదటి అంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్, హైదరాబాదు-అం.ప్ర
గమనిక: ఆదివారంకూడాతెరచియుండును

తామర, ఎక్జిమా వంటి పొక్కులు, ఎతెలిట్స్ ఫుట్, మొటిమలా?

నేడే నిక్పోడర్మ్ వాడండి. 2 వైపులలో దొరుకును
REV.1

దోరాని ఆగ్రో ఏజన్సీ

కాండజ్, బేయర్, రాలీస్ సిబా అండ్ యూనియన్ కార్బయిడ్ ఆగ్రో, కెమికల్స్‌కు డీలర్లు,

అడ్రసు:- 6-2-632/సోప్ ఫ్యాక్టరీవద్ద, న్యూబోయిగూడ,
సికిందరాబాద్-500003.
ఫోన్ : 77105

లా సా
స్పెషల్ టీ
లంసా
చాకొలెట్ టీ
ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి
మళ్ళీ వదలిపెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్

మీ దాంపత్య జీవితం ఆనంద దాయకంగా వున్నదా? లేకపోతే చాలా అనుభవము గల డా॥ మలిక్ సెక్సులిస్టును సంప్రదించండి. బలహీనతకు నరాల బలహీనతకు నిక్కచ్చియైన చికిత్స చేయబడును. 150 సంవత్సరాల నుంచి వైద్య మనేది వారి ఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు. ఆయనను మీరు సంప్రతించి కొత్త జీవితమును కొత్తశక్తిని బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాని ఎందుకు సుఖమయం జేసుకోకూడదు? చికిత్స గోప్యముగా ఉంచబడును. మందులు యంత్రాలతో చికిత్స చేయబడును. వెంటనే గుణమిచ్చును. సంప్రదించు వేళలు: ఉదయం 9-00 నుండి 1-00 వరకు, 5-00 నుండి 8-00 వరకు. ఫోన్ నంబర్ 61401 ఆదివారాలుకూడా డిస్పెన్సరీ తెరచి వుంచబడును.

మోడరన్ డిస్పెన్సరీ పంకజ్ థియేటర్ వద్ద పక్షుల్లోర్, నారాయణగూడ రోడ్, హైదరాబాదు

కర్కశంగా, గరుకుగా ఉండే పళ్ళపొడులు మీ పళ్ళకు - చిగుళ్ళకు హానికలిగించవచ్చు



కాల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, పళ్ళను కాపాడుకోండి. చెడుశ్వాసను కూడా అరికట్టండి

మీ కుటుంబంకొరకు ఎకానమీ సైజ్ కాల్గేట్ టూత్ పౌడర్ నేడే కొనండి. ఒక డబ్బా నెలల తరబడివస్తుంది.

TP.G.24 TL

అమ్మ ముద్దు ఎంత ప్రియమైనదో...
...అంతప్రియమైనది మున్నకు

పూప్-సీ® ఫీడర్



పూప్-సీ®
ఫీడర్స్ & నిపిల్స్
పూప్-సీ పిడుగు ప్రతీ బిడ్డనూ పుల్లాసపరుచుటకై 3 సైజులలో లభిస్తున్నవి

తయారుచేయువారు:
బాంబే లేటెక్స్ & డిస్పర్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
83-సి, డా. అని బిసెంట్ రోడ్, వర్లి, బొంబాయి-400 018
ఫోన్: 391705/374323 టెలిగ్రామ్: పూప్‌సీ

innovation/bld/tel/01-h

ఒకే ఒక్క లీక్ నిరోధక బ్యాటరీ
ధర తక్కువ
పనిచేస్తుంది ఎక్కువ
ఎవరెడి
డబుల్ ఎక్షన్
955



టార్చి లైట్లకు అతి ఉత్తమం
ట్రాన్సిస్టర్లకు సురక్షితం.
యూనియన్ కార్బయిడ్ వారి మార్గదర్శితమైన విజ్ఞానరంగం నుండి వెలువడింది డబుల్ ఎక్షన్ 955. ట్రాన్సిస్టర్లు, టార్చిలైట్లు ఈ రెండింటిలోనూ ఉత్తమంగా పని చేసెడి సరిసమానమైన ఒక క్రొత్త బ్యాటరీ. ఈనాడు డబుల్ ఎక్షన్ అంటేనే మీకు ఖర్చు చేసే డబ్బుకు పూర్తి విలువనిచ్చే మాట.

పాలి-తయిన సెలోడుగు రక్షణని అందు చేస్తుంది.

ఎవరెడి—సదా విశిష్టతతో అగ్రగణ్యత.

UBM-4007A/1.TEL